

కూకట్‌పల్లిలోని క్యాంపు కార్యాలయంలో జాతీయ జెండాకు వందనం చేస్తున్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, ఎమ్మెల్సీ కె.నవీన్‌కుమార్



అమరవీరుల స్థూపం వద్ద నివాళులర్పిస్తున్న కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ ఇన్‌చార్జ్ కొలన్ హన్మంత్‌రెడ్డి, సీనియర్ నేత శ్రీనివాస్‌రెడ్డి తదితరులు



గాజులరామారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నాయకులతో కలిసి జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలంగౌడ్



భారతీనగర్ డివిజన్‌లో జాతీయ పతాకానికి గౌరవ వందనం చేస్తున్న జీహెచ్ఎంసీ డిప్యూటీ కమిషనర్ సురేష్

ఘనంగా దశాబ్ది సంబురం

వాడవాడలా తెలంగాణ రాష్ట్ర అవతరణ వేడుకలు

తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది దినోత్సవాన్ని ఆదివారం శేరిలింగంపల్లి, కూకట్‌పల్లి, కుత్బుల్లాపూర్ నియోజకవర్గాల్లో ఘనంగా నిర్వహించారు. మూడు నియోజకవర్గాల్లోని అన్ని డివిజన్‌లు, ప్రభుత్వ కార్యాలయాలలో, చౌరస్తాలు తదితర ప్రాంతాల్లో జాతీయ జెండాను ఎగురవేసి సంబురాలు చేసుకున్నారు. ఈ వేడుకల్లో ఎమ్మెల్యేలు ఆరెకపూడి గాంధీ, మాధవరం కృష్ణారావు, ఎమ్మెల్సీలు, కార్పొరేటర్లు, బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీ తదితర పార్టీల నాయకులు, కార్యకర్తలు, వివిధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.



ఐడీపీఎల్‌లోని జలమండలి కార్యాలయంలో జాతీయ జెండాను ఎగురవేస్తున్న జీఎం శ్రీధర్‌రెడ్డి సిబ్బంది



మాజీ సీఎం కేసీఆర్‌కు పూలబొకే అందిస్తున్న శంభీపూర్ కృష్ణ



తెలంగాణ భవన్‌లో కేటీఆర్‌ని కలిసిన ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు



కేపీహెచ్‌బీకాలనీ టెంపుల్ బస్టాప్ వద్ద టీపీసీసీ కార్యదర్శి గాలి బాలాజీ, నాయకులు



బాగ్‌అమీర్‌లో జాతీయ జెండాను ఆవిష్కరించి గౌరవ వందనం చేస్తున్న కార్పొరేటర్ రోజాదేవి



కేపీహెచ్‌బీలో టీఎస్ఎస్‌పీడీసీఎల్ ఆర్ఆర్ జోన్ సీజీఎం ఆనంద్ ఆధ్వర్యంలో..



జయశంకర్ విగ్రహానికినివాళులర్పిస్తున్న సీనియర్ నేత గొట్టిముక్కల పద్మారావు



గాజులరామారం, భగత్‌సింగ్‌నగర్‌లో వేడుకల్లో పాల్గొన్న టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సొంటిరెడ్డి పున్నారెడ్డి



దూలపల్లిలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయం వద్ద జాతీయ జెండాను ఎగుర వేస్తున్న సంఘం డైరెక్టర్, మాజీ చైర్మన్ బూరుగుబావి సత్యనారాయణ



అమవీరుల స్థూపం వద్ద నివాళులర్పిస్తున్న శేరిలింగంపల్లి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ, కార్పొరేటర్లు, నాయకులు



కేపీహెచ్‌బీ తొమ్మిదో ఫేజ్‌లో కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు



చందానగర్‌లో వేడుకల్లో నియోజకవర్గ ఇన్‌చార్జి జగదీశ్వర్‌గౌడ్



నర్సాపూర్, ఫతేనగర్‌లో బ్రిడ్జి వద్ద జెండా ఎగురవేస్తున్న కార్పొరేటర్ పండాల సతీష్‌గౌడ్



కొండాపూర్ 8వ బెటాలియన్‌లో ఆవిర్భావ దినోత్సవ వేడుక



షాపూర్‌నగర్‌లో జెండాను ఎగుర వేస్తున్న బీజేపీ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ ఎస్.మల్లారెడ్డి తదితరులు



ఆల్విన్‌కాలనీ కార్పొరేటర్ కార్యాలయంలో నిర్వహించిన వేడుకల్లో పాల్గొన్న కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్



అయోధ్యనగర్‌లో జాతీయ జెండాను ఎగురవేస్తున్న బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహారెడ్డి



కొంపల్లిలో చైర్మన్ సన్నా శ్రీశైలంయాదవ్, కమిషనర్ శ్రీహరి



దుండిగల్ మున్సిపల్ కార్యాలయంలో చైర్‌పర్సన్ కృష్ణవేణి కృష్ణ



శేరిలింగంపల్లి జోనల్ కార్యాలయం ఎదుట జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న జడ్‌సీ స్నేహశబరీష్, కార్పొరేటర్ నాగేందర్‌యాదవ్



కేపీహెచ్‌బీకాలనీలో జనసేన ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకలో పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి ముమ్మారెడ్డి ప్రేమ్‌కుమార్



మూసాపేటలో సోనియాగాంధీ ఫ్లెక్సీకి క్షీరాభిషేకం చేస్తున్న కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి బండి రమేష్, కాంగ్రెస్ నాయకులు



మూసాపేటలోని జోనల్ కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న జెడ్సీ అభిలాష అభినవ్, అధికారులు



పరీక్షలు చేస్తున్న వైద్యులు

పర్యావరణంలో మార్పులతో మానవ జీవన విధానంపై తీవ్రప్రభావం

ఖైల్‌కాలనీ, జూన్ 2 (ఆంధ్రజ్యోతి): పర్యావరణంలో మార్పులు, కాలుష్యం మానవ జీవన విధానంపై తీవ్రప్రభావం చూపుతున్నాయని, ప్రజలు అనేక వ్యాధులకు గురవుతున్నారని వైద్యులు పేర్కొన్నారు. బీహెచ్ఈఎల్ టౌన్‌షిప్‌లోని సాయిబాబా ఆలయ కమ్యూనిటీ హాల్‌లో ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ రామస్వామి యాదవ్ ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించారు. స్టార్ ఆస్పత్రి సౌజన్యంతో ఏర్పాటుచేసిన శిబిరాన్ని బెల్ జీఎం, ఆలయ అధ్యక్షుడు వి.సుబ్రమణ్యం ప్రారంభించారు. కార్డియాలజిస్ట్ డాక్టర్ ఆదిత్య, జనరల్ ఫిజీషియన్ డాక్టర్ అభి, ఆర్థో నిపుణులు డాక్టర్ అనిత, క్లౌ డెంటల్ ఆస్పత్రి డాక్టర్ నవీన్ జక్కులు వైద్య సేవలందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంపూర్ణ ఆరోగ్యం కోసం ప్రతి రోజూ వ్యాయామం చేయాలని, పోషకాహారం తీసుకోవాలని సూచించారు. ప్రతి ఒక్కరూ కనీసం 40 నిమిషాలు వ్యాయామం, యోగా, ధ్యానం చేయాలన్నారు. సాధ్యమైనంత వరకు ఆకుకూరలు, సీజనల్ పళ్ళు, పాలు, పాల ఉత్పత్తులు, తృణ ధాన్యాలు, డ్రైఫ్రూట్స్ తీసుకోవాలని సూచించారు. మద్యం, ధూమపానానికి దూరంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు జీఎస్‌డీ.గుప్తా, ఫణీందర్, మాధవరావు, విఠల్, అసోసియేషన్ సభ్యులు జనార్ధన్, పాలం శ్రీను, ధర్మసాగర్, నాగమణి, భాస్కర్, శాంతికుమారి, తార, లతాగుప్తా, జకీర్ పాల్గొన్నారు. శిబిరంలో దాదాపు రెండు వందల మందికి పరీక్షలు చేశారు.

బైక్ రేస్‌లు నిర్వహిస్తున్న వారిపై కేసులు

రాయదుర్గం, జూన్ 2 (ఆంధ్రజ్యోతి): సైబరాబాద్ పోలీస్‌కమిషనర్,మాదాపూర్ డీసీపీ ఆదేశాల మేరకు గచ్చిబౌలిలో కోహినూర్ హోటల్ రోడ్డులో బైక్‌రేస్‌లో నిర్వహిస్తున్న వారిపై రాయదుర్గం పోలీసులు శనివారం రాత్రి ప్రత్యేక దాడులు నిర్వహించారు. సుమారు 50 స్పోర్ట్స్ బైక్‌లను సీజ్ చేశారు. బైక్‌రైడర్స్‌పై కేసులు నమోదు చేశారు. ఈ కార్యక్రమంలో రాయదుర్గం ఇన్‌స్పెక్టర్ వెంకన్న, ఎస్సైలు, 30 మంది సిబ్బంది పాల్గొన్నారు.



పోలీసులు అదుపులోకి తీసుకున్న బైక్‌రైడర్స్, సీజ్‌చేసిన స్పోర్ట్స్ బైకులు

ఆర్థిక ఇబ్బందులతో వ్యక్తి ఆత్మహత్య

పేట్‌బషీరాబాద్, జూన్ 2 (ఆంధ్రజ్యోతి): ఆర్థిక ఇబ్బందులతో ఓ వ్యక్తి ఇంట్లో ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. జగద్గిరిగుట్ట పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. జగద్గిరిగుట్ట దేవమ్మ బస్తీలో నివాసం ఉండే శ్రీనివాస్(50)ఈసీఎల్‌లోని ఓ బ్యాంక్‌లో ఉద్యోగం చేసి మానేసి ఇంటి వద్దనే ఉంటున్నాడు. అప్పుల బాధ ఎక్కువ అవ్వడంతో మద్యానికి బానిసయ్యాడు. ఆదివారం ఇంట్లో ఉరేసుకొన్నాడు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తుచేస్తున్నారు.

చిన్నారుల్లో చిత్ర కళలను పెంపొందించడం అభినందనీయం

హైదరాబాద్‌సిటీ, జూన్ 2 (ఆంధ్రజ్యోతి): చిన్నపిల్లలకు చిత్రకళలో, డ్యాన్స్, యోగా, చెస్, చేతిరాతలో శిక్షణ ఇస్తూ కళల పట్ల ఆసక్తిని, ఆరోగ్యం పట్ల శ్రద్ధను పెంపొందించటం అభినందనీయమని మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు అన్నారు. ఆదివారం పటేల్‌కుంట పార్కులో ఆర్ట్‌బార్ ఆధ్వర్యంలో సమ్మర్ క్యాంప్ సర్టిఫికెట్ పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. తెలంగాణ ఫిల్మ్ చాంబర్ వైస్ చైర్మన్ ఎ.గురురాజ్, బుద్ధి యజ్ఞ మూర్తి, ఆర్ట్ బార్ సేవలను కొనియాడారు. అనంతరం ఆర్ట్‌బార్‌లో శిక్షణ పొందిన పిల్లలకు సర్టిఫికెట్లను పంపిణీ చేశారు.



పిల్లలకు సర్టిఫికెట్లను అందజేస్తున్న ప్రముఖులు

హ్యాపీ బర్త్‌డే మహిళా పోలీస్‌స్టేషన్!

అంబర్‌పేట, జూన్ 2 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల సందర్భంగా గత సంవత్సరం జూన్ 2వ తేదీన అంబర్‌పేటలో ఏర్పాటు చేసిన ఈస్ట్‌జోన్ మహిళా పోలీస్ స్టేషన్, అంబర్‌పేట ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఏడాది పూర్తి చేసుకున్నాయి. ఆయా పీఎస్‌ల పరిధిలో వచ్చే కేసులను సత్వరపరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నాయి. అంబర్‌పేట ఈస్ట్‌జోన్ మహిళా పోలీస్‌స్టేషన్ కింద కాచిగూడ, అంబర్‌పేట, లాలాగూడ, వారాసీగూడ, చిలకలగూడ, ఉస్మానియా యూనివర్సిటీ, నల్లకుంట, సుల్తాన్‌బజార్, అఫ్జల్‌గంజ్, నారాయణగూడ పీఎస్‌లు ఉన్నాయి. సంవత్సర కాలంలో వచ్చిన కేసులను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తున్నారు. బేగంపేట మహిళా పీఎస్ నుంచి 16 కేసులు, సీసీఎస్ ఉమెన్స్ పీఎస్ నుంచి 94 కేసులు ఇక్కడికి బదిలీ అయ్యాయి. 2023లో 704 ఫిర్యాదులు రాగా వాటిలో 279 కేసుల వారు రాజీపడ్డారు. మిగతా కేసులను కూడా పోలీసులు పరిష్కరించారు. 2024లో 551 ఫిర్యాదులకు గానూ 474 కేసులు పరిష్కారమయ్యాయి.

● ఘనంగా ధ్వజారోహణం



సర్దార్ పటేల్‌నగర్‌లోని శ్రీలక్ష్మీ గోదాదేవి సమేత వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదివారం ధ్వజారోహణ కార్యక్రమానికి భక్తులు పోటెత్తారు. వేదపండితుల మంత్రోచ్చారణాల మధ్య శ్రీవారికి పూజలు నిర్వహించారు. మధ్యాహ్నం అన్నసమారాధన చేశారు.

– కేపీహెచ్‌బీకాలనీ, జూన్ 2, ఆంధ్రజ్యోతి